క్లుప్తంగా

పట్టాభిరామ స్వామికి శాంతి కల్యాణం


పట్టాభిరామ స్వామికి నిర్వహించిన శాంతి కల్యాణం

పి.గన్నవరం: స్థానిక అక్విడెక్ట్ వద్ద పట్టాభి రామ స్వామి ఆలయానికి ఇటీవల మరమ్మ తులు చేసిన నేపథ్యంలో ఆదివారం స్వామికి శాంతి కల్యాణం నిర్వహించారు. ఆలయ ధర్మ కర్తలు పేరిచర్ల భీమరాజు, సత్యవాణి దం పతుల ఆధ్వర్యంలో అర్చక స్వామి వాడపల్లి రాంబాబు నేతృత్వంలో సంప్రోక్షణ, హోమ పూర్ణాహుతి, శాంతి కల్యాణం తదితర పూజలు జరిగాయి. పేరిచర్ల వారి కుటుంబాలకు చెం దిన ఆడపడుచులు ఏటా సీతారాముల కల్యాణం నిర్వహించేందుకు రూ.2 లక్షలతో కొనుగోలు చేసిన పంచలోహ విగ్రహాలను ఆల యానికి అందజేశారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మ జలకం


నందంపూడిలో వేంచేసిన ముత్యాలమ్మ

అంబాజీపేట: నందంపూడిలో వేంచేసిన ముత్యాలమ్మ అమ్మవారి జాతరలో భాగంగా ఆదివారం అమ్మవారి జలకాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి పూజాఘటాలను పురవీధుల్లో ఊరేగించారు. అమ్మవారి పూజాఘటాలకు గ్రామ ఆడ పడుచులు ముడుపులు మొక్కులు, చలివిడి పానకాలు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆలయం వద్ద మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శని వారం రాత్రి అమ్మవారి జాతరను జరిపారు.

ఘనంగా హరినామ సంకీర్తన ఏకాహం

పి.గన్నవరం: శ్రీకృష్ణాష్టమి మహోత్సవాల సంద ర్భంగా స్థానిక గరుడేశ్వరస్వామి ఆలయం వద్ద ఆదివారం గరుడవేగ టీమ్, రామసేతు భక్త బృం దం ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలకు చెందిన భక్త బృందాలు అఖండ హరినామ సంకీర్తన ఏకాహం ఘనంగా నిర్వహించారు. అనంతరం నగర సంకీ ర్తన జరిగింది. ఒడిశా, బొబ్బిలి, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు చెందిన శ్రీకృష్ణ భక్తులు హరినామ సంకీర్తనలో పాల్గొన్నారు. సోమవారం ఉదయం నుంచి స్థానిక పట్టాభి రామాలయం వద్ద కృష్ణాష్టమి మహోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్టు భక్త బృంద సభ్యులు తెలిపారు.

అనారోగ్య బాధితుడికి సాయం


వెంకటేశ్వరరావుకు సాయం అందజేస్తున్న మంత్రి సుభాష్

మామిడికుదురు: అనారోగ్యంతో బాధపడుతున్న మామిడికుదురు శివారు చేరితోటకు చెందిన ముషినే వెంకటేశ్వరరావుకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం రూ.32 వేలు ఆర్థిక సహాయం అందించారు. గల్ఫ్ యువనేస్తం సేవా సమితి ద్వారా ఈ సహాయం అందించారు. సేవా సమితి రూ.25 వేలు, మంత్రి సుభాష్ రూ.5 వేలు, ఈశ్వరి రూ.2 వేలు వెరసి రూ.32 వేలు సహాయాన్ని మంత్రి సుభాష్ చేతుల మీదుగా అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి గల్ఫ్ యువనేస్తం సేవా సమితి ఎంతో అండగా నిలుస్తుందని ఈ సంద ర్భంగా మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఈలి శ్రీనివాస్, అప్పారి వెంక టేశ్వరరావు, యింటి గణపతి, వాసంశెట్టి వెం కట్రావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి సచివాలయ ఉద్యోగుల వినతిపత్రం

మలికిపురం: రాజోలు నియోజకవర్గ సచివా లయ సంక్షేమ విద్యా సహాయకులు ఆదివారం కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ని కలసి వినతిపత్రం అందించారు. గుడిమెళ్లంక వచ్చిన మంత్రికి రాష్ట్రంలో ఉన్న అందరూ సంక్షేమ-విద్యా సహాయకులకి సంబంధించిన జాబ్ చార్ట్ గురించి, ప్రమోషన్ చానల్ లేకపోవడం, పేస్కేల్, వెల్ఫేర్ తదితర అంశాలపై ఎదుర్కుంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా ఇటీవల ప్రభుత్వ పాఠశా లలో టాయిలెట్ ఫొటోలు తీసే బాధ్యత తీసివే యాలని వినతి పత్రం ఇచ్చారు. సానుకూలం గా స్పందించిన మంత్రి ప్రభుత్వం దృష్టిలో పెడతానని హామీ ఇచ్చారు.

స్మరణతోనే భగవంతుని సేవ

అయినవిల్లి: నిత్యం స్మరణ చేయడం ద్వారా భగవంతున్ని చేరుకోవచ్చని, భగవంతుని సేవిం చడం ద్వారానే మానసిక శాంతి లభిస్తుందని, ఆయన సేవలో తరించడం వల్ల ఇహపరలోకాల్లో జన్మ చరితార్థం అవుతోందని నల్లచెరువు అంత ర్జాతీయ శ్రీకృష్ణ మందిర్ నిర్వాహకుడు ప్రభా సుందర శ్రీనివాసదాస్ అన్నారు. ఆయన మాట్లాడుతూ భగవంతున్ని తొమ్మిది రకాలుగా భక్తి చేయడం ద్వారా ఆయనను చేరుకోవచ్చ న్నారు. శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం , అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మని వేదనం ద్వారా భక్తి చేయవచ్చన్నారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ పూజల్లో పాల్గొని ఈ సంద ర్భంగా శ్రీకృష్ణుని నామస్మరణ చేశారు. అన్న ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు.



భద్రత కల్పించాలి

ఇటీవల కోల్‌కతాలోని ఆర్జీ కర్ పీజీ వైద్య కళాశాలలో రాత్రి వేళ పనిచేసే వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన చూస్తుంటే చాలా భయం కలిగించింది. మహిళా వైద్యులు పని చేసే చోట కచ్చితంగా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలి. సీసీ కెమెరాలు, పోలీసు పర్య వేక్షణ ఏర్పాటు చేయాలి.

– పి.సౌమ్య, వైద్యాధికారి, ఆత్రేయపురం పీహెచ్‌సీ



ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి

మహిళలపై జరిగే దారుణాలు అరికట్టడానికి ప్రభుత్వాలు ప్రత్యేకమైన చట్టాలు తీసుకురావాలి. నిత్యం 24/7 సేవలు అందించే వైద్యులు, వైద్య సిబ్బందికి సంబంధించి చట్టాలను అమలు చేయాలి. ఆసుప త్రిలో కనీస వసతి, భద్రత సదుపాయాలు, మంచి లైటింగ్, సెక్యూరిటీ, సీసీ కెమెరాలు వంటివి ఏర్పాటు చేయాలి.



– జీవీ గీతాంజలి, వైద్యురాలు, పీహెచ్‌సీ, ముక్కామల

శాకాహారమే ఆరోగ్యానికి రక్ష

- కూరగాయలతో ఆరోగ్యసిరి
- ప్రస్తుత వ్యాధుల కాలంలో ఆరోగ్య నియమాలు తప్పనిసరి
- తాజా పండ్లు, ఆకుకూరల వినియోగంతో రోగ నిరోధక శక్తి
- వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యం


కూరగాయలు

కొత్తపేట: ప్రస్తుతం ఎక్కడికక్కడ సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. సాధారణ జ్వరాలతో పాటు టైఫాయిడ్, మలేరియా, అక్కడక్కడా డెంగీ జ్వరా లతో జనం బాధపడుతున్నారు. గ్రామాల్లో ఆర్ఎం పీలు, పీఎంపీలకు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు జ్వరపీడితుల తాకిడి ఎక్కువైంది. దీనికి వర్షాకాలం తో పాటు వాతావరణం అననుకూలత ఒక కారణమైతే వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించక పోవడం, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం, వ్యాయామానికి దూరంగా ఉండడం వల్లే వ్యాధుల బారిన పడుతున్నారని వైద్యులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్య నియమాలు పాటించడం ఎం తో ముఖ్యం. వ్యాధుల బారిన పడకుండా ఉండా లంటే కూరగాయలు, ఆకుకూరలతో మంచి ఆహా రం, తగిన జాగ్రత్తలు తీసుకుంటే మేలని వైద్యులు సూచిస్తున్నారు.

నీరు, పాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

పరిశుభ్రమైన నీటినే తాగాలి. సరిపడా నీరు తాగితే 50 శాతం రుగ్మతలు దూరమవుతాయి. ఎక్కువగా కాచి చల్లార్చిన నీటినే తీసుకోవాలి. నీటితో పాటు పాలు కూడా చాలా అవసరం. రోజుకు 250 మిల్లీలీటర్ల పాలు తాగాలి. కాఫీ, టీ అలవాటు ఉన్నవారు రోజుకు ఒకటి, రెండు సార్లు కంటే ఎక్కువ తీసుకోరాదు. ఆహారంలో పల్లీలు, మినుములు, బాదం పప్పు వంటివి ఏదో ఒకటి ఉండేలా చూసుకోవాలి. ప్రతిరోజు ఏదో ఒక ఆకుకూర 100 గ్రాములు ఉండేలా చూసుకోవాలి. జామ, నిమ్మ, ఉసిరి ఏదో ఒక దానిని తప్పకుండా తీసుకోవాలి. రోజువారీ ఆహారంలో తాజా కూరలు, కూరగాయలు, పం డ్లు ఉండేలా చూసుకోవాలి. కూరగాయలు, పం డ్లలో ఉండే సూక్ష్మపోషక పదార్థాలు, ఫైబర్ శరీ రానికి ఎంతో మేలు చేస్తాయి. పసుపు, నారింజ రంగులో ఉండే పండ్లు కొన్నిరకాల దీర్ఘకాలిక జబ్బులను నిరోధిస్తాయి. తాజాగా ఉండే తాజా కూరగాయలు, పండ్లను జ్యూస్ రూపంలో కూడా తీసుకోవచ్చు. మాంసాహారులైతే రోజూ ఉడికిం చిన గుడ్డు, వారంలో ఒకసారి చికెన్, మటన్, రొయ్యలు వంటివి స్వల్పంగా తినాలి. ప్రస్తుత వ్యాధుల సీజన్‌లో వాటికి, ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉండటమే మంచిది. నిల్వ చేసిన ఆహారం, తీపి పదార్థాలు తీసుకోకూడదు. బయట దొరికే రెడీ మేడ్ ఆహారం, కూల్‌డ్రింక్స్, ఫ్రిజ్‌లో నిల్వ ఉం చిన ఆహార పదార్థాలు తీసుకోకపోవడం ఉత్త మం. భోజనానికి ముందు, తర్వాత తప్పనిస రిగా సబ్బుతో చేతులను శుభ్రం చేసుకోవాలి.

రోజువారీ ఆహారం ఇలా..

ఉదయం రెండు ఇడ్లీలు లేదా 60 గ్రాముల గింజ ధాన్యాలు లేదా 25 గ్రాముల పప్పులు, 150 మిల్లీ లీటర్ల పాలు తీసుకోవచ్చు. ఉదయం 11 గంటల సమయంలో ఏదో ఒక పండు, నిమ్మరసం లేదా జామకాయను తీసుకోవాలి. ఇవి అందుబాటులో లేకుంటే ఒక గ్లాసు పాలైనా తాగాలి. మధ్యాహ్నం భోజనంలో 75 గ్రాముల గింజ ధాన్యాలు, ఆకు కూరలు, పెరుగు ఉండేలా చూసుకోవాలి. సాయం త్రం 5 గంటలకు 50 గ్రాముల గింజ ధాన్యాలతో చిరుతిండి, ఒక కప్పు పాలు తీసుకోవాలి. రాత్రి భోజనంలో రెండు కప్పుల అన్నం లేదా రెండు చపాతీలు లేదా పుల్కాలు తీసుకోవాలి.

జలుబు నివారణకు..

ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున తడిస్తే జలుబు వస్తుంది. గొంతు నొప్పులు రావచ్చు. జలుబు, దగ్గు, ఆయాసం వంటి సమస్యల నుంచి ఉపశ మనం కోసం మిరియాలు, అల్లం, వెల్లుల్లి బాగా ఉపయోగపడతాయి. వీటిని అవసరం మేరకు వేడి నీరు, పాలు, టీలో కలుపుకుని తాగితే ఉపశమనం లభిస్తుంది.

మంచి ఆహారంతో ఆరోగ్యం



ప్రస్తుత వాతావరణంలో గ్రామాల్లో అక్కడక్కడా సీజనల్ జ్వరాలతో బాధపడుతున్నారు. ఆరోగ్య నియమాలు పాటించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నాం. ఆహారం బాగా ఉడికించి తినాలి. ప్రతిరోజు తీసుకునే ఆహారంలో విటమిన్లు కలిగిన వాటిని తీసుకోవాలి. అలా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. పిల్లల్లో వాంతులు, విరేచనాలు, తట్టు, శ్వాసకోస సంబంధ వ్యాధులను నివారించేందుకు ఏ విటమిన్ బాగా పనిచేస్తుంది. తోటకూర, మెంతి కూర, పాలకూర, క్యారెట్, కెరోటిన్ ఉన్న మునగాకు, మామిడి, బొప్పాయి, గుమ్మడి వం టివి తీసుకోవడం వల్ల శరీరానికి సరిపడా విట మిన్లు అందుతాయి. సంపూర్ణ ఆరోగ్యా నికి దోహదపడతాయి.

– డాక్టర్ ఎం.వంశీ, సీహెచ్‌సీ, కొత్తపేట

నేటి నుంచి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు

కొత్తపేట: మండలంలోని వానపల్లిలో నూతనంగా నిర్మించిన కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు సోమవారం నుంచి ప్రారంభం కాను న్నాయి. వానపల్లి సంతమార్కెట్ సెంటర్‌లో శ్రీ, భూ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆల యానికి గ్రామానికి చెందిన రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు నేమాని భాస్కరరామం, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కృషి మేరకు టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నిధులు రూ.1.5 కోట్లు మంజూరయ్యాయి. అలాగే గ్రామ దేవత పళ్లాలమ్మ అమ్మవారి ఆలయం ముఖ మండపం, రాజగోపురం, శాలాహారం తదితర నిర్మాణాలకు సుమారు రూ.1.50 కోట్లు మంజూరు చేయించగా ముఖ మం డపం, రాజగోపురం నిర్మాణాలు పూర్తి చేసి ఈ ఏడాది ఫిబ్రవరి 14న చిర్ల జగ్గిరెడ్డి, భాస్కరరామం ప్రారంభించిన విషయం తెలిసిందే. వేంకటేశ్వ రస్వామివారి ఆలయానికి సంబంధించి శ్రీ, భూ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి విగ్రహాలు, గరుడ, ద్వారపాలక, నూతన ఆలయ, రాజగోపుర, ఆలయ శిఖర, జీవధ్వజ ప్రతిష్ఠాపన మహోత్స వాలు సోమవారం ప్రారంభించి మూడు రోజుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 28 (బుధవారం) ఉదయం 8.11 గంటలకు దేవ తామూర్తుల విగ్రహాల ప్రతిష్ఠ వైభవంగా నిర్వహిం చనున్నారు.

నిత్యాన్నదానానికి విరాళం


దాత వెంకట్రావు దంపతులకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న అర్చకులు

అయినవిల్లి: అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి ఆల యంలో అమలు చేస్తున్న నిత్యాన్నదాన పథకానికి గంగవరానికి అల్లూరి వెంకట్రావు, లక్ష్మీజానకి దం పతులు ఆదివారం రూ.10,116 విరాళం అందజే శారు. ఈ సొమ్ము ఆలయ అర్చకులకు అంద జేశారు. దాతను అర్చకులు వేదాశీర్వచనం పలికి, స్వామి శేషవస్త్రాలు, ప్రసాదం, చిత్రపటం అందజే శారు. దాతను పలువురు అభినందించారు.

బీకే మండల్ జయంతి

మలికిపురం: బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీకే మండల్ జయంతిని ఆదివారం మలికిపురంలోని పూలే-అంబేడ్కర్ భవనంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో గుబ్బల బాబ్జి, గెద్దం తులసీ భాస్కరరావు, కోళ్ల వేణు, నల్లి శివకుమార్, తాడి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

సేవాపత్రం గ్రహీతకు ఘన సత్కారం


అంబాజీపేటలో సుబ్రహ్మణ్యంను సత్కరిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు, స్థానికులు

అంబాజీపేట: దేశ సేవకి మించిన సేవ మరొకటి లేదని, దేశానికి సేవలందించే భాగ్యం కలగడం అదృష్టంగా భావించాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటే శ్వరరావు అన్నారు. ఒడిశా-ఛత్తీస్‌ఘడ్ బోర్డర్ కమాండోగా విధులు నిర్వహిస్తున్న మట్టపర్తి సుబ్ర హ్మణ్యంను పలువురు అభినందించారు. స్థానిక బస్‌స్టేషన్ సమీపంలో జీఎస్ఆర్ లే అవుట్‌లో ఆది వారం జరిగిన కార్యక్రమంలో పలువురు పాల్గొని ప్రసంగించారు. సుబ్రమణ్యం 2013 నుంచి గ్రేహౌండ్స్ వైజాగ్ విభాగంలో పనిచేస్తున్నారు. విధి నిర్వహణలో ప్రతిభా పాటవాలు కనబర్చి ప్రెసిడెం ట్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డు రావటం గర్వకా రణంగా భావిస్తున్నామన్నారు. సుబ్రహ్మణ్యం దేశా నికి అందిస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15న విజయవాడలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా సురక్ష సేవాపత్రం అందుకు న్నారు. అనంతరం సుబ్రహ్మణ్యంను స్నేహితులు, బంధువులు, స్థానికులు కొర్లపాటి గోపి, దొమ్మేటి సత్యమోహన్, ఘనంగా సత్కరించారు.

మహా సంప్రోక్షణ ఉత్సవాలు


గుమ్మిలేరులో వేంచేసిన వేంకటేశ్వరస్వామి ఆలయం

ఆలమూరు: మండలంలోని గుమ్మిలేరులో వేంచే సిన శ్రీ, భూ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయం లో ఈనెల 26 నుంచి 28 వరకు మహా సంప్రోక్షణ నిర్వహించేందుకు ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు చేశారు. నాలుగు దశాబ్దాల క్రితం గ్రామానికి చెం దిన రెడ్డి వెంకట్రావు కుటుంబసభ్యులు నిర్మించిన ఈ ఆలయం ఇటీవల పునర్నిర్మాణం చేపట్టారు. రూ.40 లక్షలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కావడంతో స్వామికి మహా సంప్రోక్షణ కార్య క్రమం చేపట్టారు. దీనిలో భాగంగా ఈనెల 26, 27, 28 తేదీల్లో ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహిం చనున్నారు. వేద పండితుల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి గుమ్మిలేరు గ్రామానికి చెందిన వంక వీర వెంకట సత్యనారాయణ మూర్తి దంపతులతో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈనెల 28న సంప్రోక్షణ అనంతరం స్వామికి కల్యాణో త్సవం తదుపరి భారీ అన్న సమారాధన నిర్వహిం చేందుకు ఏర్పాటు చేశారు. గుమ్మిలేరు వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహా సంప్రోక్షణ కార్య క్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిం చాలని కమిటీ సభ్యులు కోరారు.

విద్యార్థినికి రూ.65 వేల సాయం


విద్యార్థినికి చెక్కు అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధి వినోద్

మామిడికుదురు: మగటపల్లి గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని శ్యామ ప్రసన్నకు ఆదివారం నామన ఫౌండేషన్ ద్వారా రూ.65 వేల ఆర్థిక సాయం అందించారు. ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ నామన వినోద్ ఈ చెక్కును విద్యార్థినికి అందజే శారు. ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ చైర్మన్ నామన రాంబాబు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ మాజీ చైర్మన్ అడబాల సాయిబాబు, నామన రమే ష్, తిరుమల సీతా మహాలక్ష్మి పాల్గొన్నారు.

కృష్ణుడు, లక్ష్మీదేవి చిత్రాలతో యూరోపియన్ నాణెం



అమలాపురం టౌన్: యూరోపియన్ దేశం ఆస్టియా ముద్రించి విడుదల చేసిన కృష్ణుడు, లక్ష్మీదేవి చిత్రాలతో 100 యూరోల బంగారు నాణేన్ని అమలాపురానికి చెందిన నాణేల సేకర ణకర్త పుత్సా కృష్ణ కామేశ్వర్ సేకరించారు. నాణే నికి ఒక వైపు చుట్టూ నెమలి పింఛాలతో ఉన్న లలితాసనంలో కూర్చున్న కృష్ణుని చిత్రాన్ని ముద్రించారు. మరోవైపు చుట్టూ ఏనుగులు ఉం డి మధ్యలో కమలంపై కూర్చుని ఉన్న లక్ష్మీదేవి చిత్రాన్ని ముద్రించారు. లక్ష్మీదేవి నాలుగు చేతుల్లో రెండింటిలో తామర పువ్వులను పట్టుకుని ఉండగా, మరో రెండు చేతుల నుంచి బంగారు నాణేలు పడు తున్నట్లుగా ముద్రించారు. దీనిపై సంస్కృత పద మైన 'నిష్కా'ను ముద్రించారు.

ఒంటెలపై అమారీల ఊరేగింపు


అర్బయిన్‌లో భాగంగా ఒంటెలపై అమారీల ఊరేగింపు

మామిడికుదురు: ముస్లింల ఆరాధ్య దైవం హజరత్ ఇమామ్ హుస్సేన్, అతని పరివారం (అమరత్వం పొందిన 40వ రోజు) అర్బయిన్ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఒంటెలపై అమారీలను ఊరేగించారు. దీనిలో భాగంగా స్థానిక ఇమామ్ రజా పంజా నుంచి నగరం మంజిలే కర్బలా వరకు అమారీలను ఊరేగించారు. మర్షియా ఆలపిం చారు. హజరత్ ఇమామ్ హుస్సేన్ కుటుంబ సభ్యు లను బందీఖానా నుంచి విముక్తులను చేసిన ఘట్టా లను ముస్లింలు స్మరించుకున్నారు. మత ప్రబోధ కుడు మహ్మద్ ఇబ్రహీమ్ మజ్లిస్ ఆలపించారు. మామిడికుదురులోని హజరత్ అబ్బాస్ పంజాలో మజ్లిస్ జరిగింది. దీంతో పాటు హజరత్ ఇమామ్ హుస్సేన్ పంజాలో కూడా మజ్లిస్ జరిగింది. ఈ పంజా నుంచి గుమ్మటాన్ని తీసి ఊరేగించారు. గురుహే తాజ్‌దారే పురాత్ భక్త బృందం ఆధ్వర్యం లో ఈ కార్యక్రమాలు జరిగాయి. పలు భక్త బృం దాలు భక్తులకు ప్రసాదాలు వితరణ చేశాయి.

పీచు బొమ్మల తయారీకి ప్రోత్సాహం

మామిడికుదురు: కొబ్బరి పీచు బొమ్మల తయారీకి మరింత ప్రోత్సాహం అందిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. పాశర్ల పూడి గ్రామంలోని ఆక్సిజన్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలోని కోనసీమ కొబ్బరి పీచు బొమ్మల తయారీ కేంద్రాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. పీచు బొమ్మలు పర్యావరణ అనుకూలమైనవని అన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి అవి దోహద పడతాయ న్నారు. వీటికి మార్కెటింగ్ సదుపాయం కల్పించేం దుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పీచు బొ మ్మల తయారీ విధానాన్ని అసోసియేషన్ వ్యవస్థాప కుడు కటికిరెడ్డి గంగాధరం మంత్రికి వివరించారు.

పేకాడుతున్న నలుగురి అరెస్ట్

తాళ్లరేవు: మండలంలోని నీలపల్లి గ్రామ పంచాయ తీలో పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురు వ్యక్తు లను అరెస్ట్ చేసినట్లు కోరంగి ఎస్ఐ పి.సత్యనా రాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు స్థానిక చేపల మార్కెట్ సమీపంలో కొం దరు పేకాట ఆడుతుండగా అందిన సమాచారం మేరకు దాడిచేయగా నలుగురు వ్యక్తులు పట్టుబడ్డా రన్నారు. వీరిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించను న్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

గ్రామాల్లోనే ఉపాధి అవకాశాలు


మలికిపురంలో మహిళా సంఘాలకు నమూనా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్


మామిడికుదురులో చెక్కు అందజేస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వరరావు


అంబాజీపేటలో డ్వాక్రా మహిళలకు చెక్కు అందిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ వరలక్ష్మి


తొత్తరమూడిలో మహిళా సంఘ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎంపీడీఓ శ్రీవెంకటాచార్య

మలికిపురం: గ్రామీణ ప్రాంతాల్లో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ దేశ వ్యాప్తంగా ఆదివారం ప్రారంభిం చిన 100 రోజుల లక్ పతి దీదీల తయారీ కార్యక్ర మంలో మండలంలోని లక్కవరంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే దేవ ప్రారంభించారు. వెబ్ ద్వారా నిర్వహించిన ప్రచారాన్ని ఆయన మహిళలతో కలసి వీక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలి చ్చేందుకు ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తుందని లబ్ధిదారులు అనుకూలమైన యూనిట్లను, వ్యాపా రాలని ఏర్పాటు చేసుకుని లబ్ధి పొందాలని సూచిం చారు. ఎక్కడో దూర ప్రాంతాలకు ఉపాధి కోసం వెళ్లకుండా ఉన్న చోటే మన చుట్టూ అనేక అవ కాశాలు ఉన్నాయని అన్నారు. ప్రధానంగా నియోజకవర్గంలో లేస్ భవనాలు నిరుపయోగంగా ఉన్నట్లు గుర్తించామని వాటి ద్వారా ఉన్న అవకాశా లను పరిశీలిస్తామన్నారు. ప్రధానంగా లేస్ ఉత్ప త్తుల విక్రయాలని, మెటీరియల్‌ను ప్రభుత్వం అం దిస్తే మహిళలకు ప్రయోజనంగా ఉంటుందని సభలో పలువురు మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసు కొచ్చారు. నియోజక వర్గంలోని మూడు మండ లాలకు చెందిన మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా మంజూరైన సుమారు రూ.15 కోట్ల రుణాల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. సమావేశంలో ఎంపీపీ మేడిచర్ల వెంకట సత్యవాణి, వైస్ ఎంపీపీ సుందర శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు మంగెన భూదేవి, సర్పంచ్ కోట పుష్ప కుమారి, ఏపీఎంలు వరాలు బాబు, అజయ్, ఇన్‌చార్జి ఏపీఎంలు విజయ్, నాగమణి మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

లక్షాధికారులను చేయడమే లఖ్‌పతి దీదీ లక్ష్యం

మామిడికుదురు: పేదలను లక్షాధికారులను చేయ డమే పీఎం లఖ్‌పతి దీదీ కార్యక్రమం లక్ష్యమని ఎం పీడీఓ కె.వెంకటేశ్వరరావు, డీఆర్‌డీఏ ఏపీఎం డి.అ జయ్ పేర్కొన్నారు. మామిడికుదురు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆదివారం 15 ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాల సభ్యులకు వివిధ రుణాల రూపేణా రూ.1.50 కోట్ల చెక్కును పంపిణీ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ పీఎం లఖ్‌పతి దీదీ కార్యక్రమం లైవ్ ప్రసారాన్ని మహిళా సమాఖ్య కార్యాలయంలో వీక్షించే విధంగా ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా జరిగిన సమావేశంలో బీజేపీ నేతలు పాలూరి సత్యానందం, మెండా ఆదినారా యణ మాట్లాడుతూ పీఎం మోదీ ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. సమావే శంలో పలు గ్రామాలకు చెందిన ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి మహిళా లక్షాధికారి కావాలి

అంబాజీపేట: ప్రతి మహిళా ఆర్థిక స్వావలంబన కలిగి లక్షాధికారి దిశగా అడుగులు వేసి అభివృద్ధి చెందాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి అన్నారు. మహా రాష్ట్రలోని జల్‌గావ్‌లో పీఎం మోదీ జరుగుతున్న లఖ్‌పతి దీదీ కార్యక్రమాన్ని అంబాజీపేట డ్వాక్రా కార్యాలయం వద్ద ఏపీఎం జి.గంగాధర్ అధ్యక్షతన ఆదివారం టీవీ ద్వారా వీక్షించారు. ఈ సందర్భం గా ఎంపీపీ, జెడ్పీటీసీలు మాట్లాడుతూ డ్వాక్రా సం ఘాల నుంచి రుణాలు తీసుకున్న ప్రతి మహిళ ఏదో రూపంలో ఆర్థికంగా బలోపేతం చెందాల న్నారు. అనంతరం డ్వాక్రా నుండి మంజూరైన రుణాల చెక్కును డ్వాక్రా సంఘాల మహిళలు అం దుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పబ్బినీడి రాంబాబు, దాసరి వీరవెంకట సత్యనారాయణ, యానిమేటర్లు, డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొ న్నారు.

అయినవిల్లిలో..

అయినవిల్లి: స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలను ఆర్థికంగా నైపుణ్యవంతులుగా తీర్చిది ద్దటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తు న్నాయని ఎంపీడీఓ తాడి శ్రీవెంకటాచార్య అన్నారు. ఆదివారం తొత్తరమూడి మహిళా సమా ఖ్య భవనంలో లాఖ్‌పతి దీదీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ హాజరయ్యారు. తొత్తరమూడి గ్రామ సర్పంచ్ వార జయసావిత్రి అధ్యక్షతన ఈ సమావేశం వహించారు. టీవీలో కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం ఆగస్టులో మహిళా సంఘాలకు వివిధ వాణిజ్య బ్యాంకుల నుంచి అందించిన రూ.3.71 కోట్ల చెక్కును మహిళ లకు అందించారు. కార్యక్రమంలో ఏపీఎం ఎం.వెం కటేశ్వరరావు, వైస్ ఎంపీపీ బయ్యా చినబాబు, అయినవిల్లి సర్పంచ్ కాకర శ్రీనివాస్, బీజేపీ నియో జకవర్గ సమన్వయకర్త సీహెచ్ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.